చరిత్ర

# అందరివాడు

## మనసు విశాలం...మనిషి బంగారం
## ప్రజాసేవకు నిరంతరం అంకితం
## తెరచిన పుస్తకం

# కే.పి.వివేక్ జీవితం







## పుట్టిన రోజు శుభాకాంక్షలు
## ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్

ప్రత్యేక సంచిక

S tv SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

www.Sandeshtv.in

SANDESH PLUS

మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

# ముందుమాట

# అనితర సాధ్యం ఆయన మార్గం






ప్రజాజీవితంలో ఉన్నామని చెప్పే చాలా మంది ప్రజలకు దూరంగానే ఉండడం విచిత్రం అనిపిస్తుంది. మూడుదశాబ్దాలకు పైగా పాత్రికే య వృత్తిలో ఉన్న నాకు ఎంతో మంది ఎమ్మెల్యేలు.. ఎంపీలు.. వివిధ పార్టీల అధ్యక్షులు ఇతర కీలక నేతలను నిశితంగా గమనించే అవకాశం దక్కింది. వారిలో ఎందరో దిగ్గజాలు కూడా ఉన్నారు. కొందరు ముఖ్యమంత్రులు కూడా అయ్యారు. వారిలో ఎక్కువ మంది ప్రజలకు ఏదో ఒక మంచి చేసినవారే. ప్రజలకోసం ఎంతో కొంత పాటుపడినవారే. అయితే చాలా కొద్ది మంది మాత్రం ప్రజలతో మమేకం అవ్వడానికి ఎక్కువగా ఆసక్తి చూపేవారు. అటువంటి నాయకుల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేక్ ఒకరు. ఆయన తెలంగాణా ఉద్యమంలో అడుగు పెట్టినప్పటినుంచి పరిశీలిస్తున్నాను. మంచి చదువరి అయిన వివేక్ ఉద్యమ కాలంనుంచే జనంతో మమేకం అవ్వడాన్ని ఒక వ్యాపకంగా పెట్టుకున్నట్లు అనిపిస్తుంది నాకు. 2014 ఎన్నికల్లో ఆయన మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు. 2018 ఎన్నికల్లో ఆయన గులాబీ పార్టీ నుండి పోటీ చేశారు. రెండో సారి ఆయన గెలుస్తారో లేదో అన్న అనుమానాలు ఉండేవి. కానీ ఆయన సునాయసంగా గెలిచారు. 2023ఎన్నికల నగారా మోగింది. అపుడు ఓ ఇంటర్వ్యూకని నేను వివేక్ ను కలిశాను. ఆ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. పట్ల వ్యతిరేకత లేకపోయినా..కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలత పెరుగుతోందని రక రకాల సర్వేలు చెప్పడం..రాజకీయ విశ్లేషకులు కూడా కాంగ్రెస్ హవా వీస్తోందని ఘంటాపథంగా చెప్పడాన్ని వివేక్ దృష్టికి తీసుకు వచ్చాను. 'ఈ (2023) ఎన్నికల్లో మీరు గెలిచే అవకాశాలు బాగా తక్కువగా ఉన్నాయని అందరూ అంటున్నారు మరి మీరేమంటారు?' అని ప్రశ్నించాను. దానికి వివేక్ చిరునవ్వు నవ్వి... గెలుపు ఓటముల గురించి నేను ఆలోచన చేయను. అది నా పద్ధతి కాదు. ఒక వేళ గెలిస్తే జనంలో ఉంటూ వారికి సేవ చేసుకుంటాను. ఒక వేళ ఓడిపోతే జనంతో ఉంటూ వారి సమస్యలపై పోరాడతాను రెండింటిలో ఏదైనా ప్రజలతోనే ఉంటాం కదా..అదే నాకు ముఖ్యం. బహుశా నేను గెలిచి మా పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి రావచ్చు..కానీ నాకు మంత్రి పదవి కంటే కూడా నియోజక వర్గ ప్రజల ఆదరాభిమానాలే ఎక్కువ సంతోషాన్ని ఇస్తాయి' అన్నారు.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



బి.ఆర్.ఎస్. శ్రేణులు కూడా వివేక్ మూడో సారి గెలవడం కష్టమే అనుకున్నారు. అయితే వివేక్ ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించారు. ఇంచుమించు 2007 నుంచి కూడా ఆయన జనంతోనే జనంలోనే ఉంటున్నారు. మీరు బాగా చదువుకున్నారు కదా మంచి ఉద్యోగం చేసుకోకుండా రాజకీయాల్లోకి ఎందుకు వచ్చారని ఓ సారి అడిగాను. దానికి ఆయన ఏం చెప్పారంటే‘ నేను బాగా చదివానని ఎవరు చెప్పారు. విశ్వ విద్యాలయాల్లో నేను మంచి చదువులు చదివి ఉండచ్చు. కానీ నా దృష్టిలో అది చదువే కాదు. మంచి చదువంటే చుట్టూరా ఉన్న సమాజాన్ని చదవడం. చుట్టూరా ఉన్న ప్రజల జీవితాలు అర్థం చేసుకోవడం. వారి సమస్యలపై అవగాహన పెంచుకోవడం. వాటిని ఎలా పరిష్కరించాలో మార్గాలు అన్వేషించడం. అందుకోసమే నేను ఎప్పుడూ జనంతో జనంలో ఉంటున్నాను‘ అన్నారు. ఈయన అరుదైన రాజకీయ నాయకుడని అప్పుడే అనిపించింది.

2014లో ఆయన టిడిపి తరపున గెలిచారు. అధికారంలో బి.ఆర్.ఎస్. ఉంది.2023లో ఆయన బి.ఆర్.ఎస్. తరపున గెలిచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తాను ఉన్న పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా.. తానుఎమ్మెల్యేగా ఉన్నా లేకపోయినా తనకు ఫరాక్ పడదంటారు. కాకపోతే బంగారు తెలంగాణా సాధన కోసం అహోరాత్రులూ శ్రమించిన కేసీయార్ మూడో సారి ముఖ్యమంత్రి అయితే తెలంగాణా దశ దిశ మరింత అద్భుతంగా ఉండేవని అన్నారు వివేక్. ఎప్పుడూ ప్రజలతోనే ఉంటారు. లేదా తన క్యాంప్ ఆఫీస్ లో ప్రజా సమస్యలు వింటూ ఉంటారు. మీడియా ప్రతినిథులు ఆయన్ను ఎప్పుడు ఇంటర్వ్యూ చేయాలనుకున్నా ఆయన ఇంట్లోనో ఏదైనా హోటల్ లోనో దొరకరు. ఏదో ఒక బస్తీలో ఏదో ఒక కార్యక్రమానికి శ్రీకారం చుడుతూనో.. ఏదో ఒక ప్రారంభోత్సవంలోనో కనపడతారు. కార్యక్రమం అయిపోయాక అక్కడే మీడియాతో మాట్లాడేసి తన మనసులో ఉన్నది బయట పెడతారు. అంతా పారదర్శకంగానే చేస్తారు. అదే ఆయన బలం అని చెప్పచ్చు. నేను నివసించేది కూడా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోనే. వివేక్ పనితీరు గురించి మాట్లాడుకోవాలంటే నియోజక వర్గాన్ని ఒక్కసారి చూసొస్తే సరిపోతుంది. వివేక్ నిజంగానే జనం మెచ్చిన మనిషా లేక మీడియా ముందు అలా నటిస్తున్నారా అన్న అనుమానాలు మీకొస్తే ఒక్కసారి నియోజక వర్గ ప్రజలను తట్టి చూడండి. వారితో ఒక్క నిముషం మాట్లాడండి. అభివృద్ధి జరిగిందో లేదో మీరే మీ కళ్లతో తెల్సుకోండి. మీక్కావలసిన సమాధానాలు మీకే వస్తాయి.ప్రజల కోసం ఆలోచించే నేతలు పది కాలాల పాటు బాగుండాలని మేథావులు అంటూ ఉంటారు.

జనం కోసం తపించే వివేక్ ఎన్నో ఏళ్ల పాటు నిరుపేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను.



అనిల్ కుమార్ కుంట....
SANDESH PLUS
93933 44405

www.Sandeshtv.in

# అనుక్షణం జనంతో మమేకం...

# అనితర సాధ్యం వివేక్ ప్రజాజీవితం

**ప్రజలతోడిదే జీవితం అనుకున్నారు**

**ఆ ప్రజలే ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారు**

**ప్రజాసమస్యల పరిష్కారానికి అంకితమయ్యారు**

నచ్చిన నేతను వరుస విజయాలతో అందలం ఎక్కించారు.ఒక సారి ఎన్నికల్లో గెలవడమే పెద్ద సవాల్. ఎన్నికలు గెలవాలంటే జనం మనసులు గెలవాలి. అది అంత ఈజీ కాదు.చాలా మంది ఒట్టి ఒట్టి హామీలతో జనాన్ని బుట్టలో వేసుకోవచ్చుననుకుంటారు. అటువంటి వారు ఒకసారి గెలిచినా తర్వాతి ఎన్నికల్లో అడ్రస్ గల్లంతు అయిపోతుంది. కొద్ది మంది ఉంటారు.. ఎన్నికల్లో గెలుపు వారికి ముఖ్యం కాదు. జనంతో మమేకం అవుతూ వారితోనే జీవితం సాగాలనుకుంటారు. జనానికి కష్టం వస్తే అది తన కష్టంగా భావిస్తారు. అర్ధరాత్రి అయినా అపరాత్రి అయినా ఏదో ఒక సమస్యతో ఎవరైనా తమని ఆశ్రయిస్తే చాలు ఆ సమస్య పరిష్కరించే వరకు నిద్రపోరు. అటువంటి నేతలను జనం కూడా మర్చిపోరు. అనుక్షణం తమ గుండెల్లో పదిలంగా దాచుకుంటారు. ఆ నేతను మనసారా ఆరాధిస్తారు.





S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# అహర్నిశలూ ప్రజలకోసమే జీవనం..

# అందుకే వెల్లువెత్తింది ప్రజాభిమానం



నాయకుడు పిలుపునిస్తే చాలు కదం తొక్కుతూ కదలి వస్తారు. అటువంటి అభిమానం నిండిన ప్రజలే తన సైన్యం అనుకున్న నేతలను జనమే గెలిపించుకుంటారు. అటువంటి అరుదైన నాయకుడే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి. వివేకానంద గౌడ్.కే.పి.వివేక్ అంటేనే కుత్బుల్లాపూర్ గుర్తుకు వస్తుంది. కుత్బుల్లాపూర్ అంటేనే కేపీ వివేక్ స్ఫురణకు వస్తారు. ఎందుకంటే ఎంతో సంక్లిష్టమైన భిన్న వర్గాలు కులాలు మతాలు ప్రాంతాల ప్రజలు నివసించే ఈ మినీ ఇండియా లో ఎన్నికల్లో విజయం సాధించడం మామూలు విషయం కాదు. అటువంటిది కేపీ వివేకానంద ఈ నియోజక వర్గం నుండి వరుసగా మూడు సార్లు విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు. వరుసగా గెలవడమే ఓ రికార్డు అనుకుంటే..వివేక్ మరో రికార్డ్హు క్రియేట్ చేశారు. మొదటి ఎన్నికలో వచ్చిన మెజారిటీ కన్నా రెండో సారి గెలిచినపుడు మెజారిటీ పెంచుకున్నారు. మూడో సారి గెలిస్తే అదే గొప్ప అని అందరూ అనుకుంటోంటే వివేక్ మరింత భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# వరుసగా మూడు సార్లు గెలిపించి
# ప్రేమను చాటుకున్న కుత్బుల్లాపూర్ ప్రజానీకం

అంతే కాదు 2023 లో జరిగిన తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన అభ్యర్థిగా చరిత్ర సృష్టించారు. ఇది నభూతో నభవిష్యతి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. గతంలో ఎన్నడూ ఎక్కడా ఇటువంటి విజయ పరంపర చూడలేదంటున్నారు రాజకీయ పండితులు. ప్రత్యేకించి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇటువంటి విజయం నిజంగా అపురూపం..అపూర్వం అంటున్నారు సీనియర్ జర్నలిస్టులు. ఇలా వరుస విజయాలు సాధించడం ఎలా సాధ్యమైంది? ప్రజలు ప్రతీ ఎన్నికలోనూ ఆయన మెజారిటీని ఎందుకు పెంచుతూ పోయారు? ఏంటాయన విజయ రహస్యం? అని రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చే జరిగింది. ఇదే విషయాన్ని వివేక్ నే ప్రశ్నిస్తే ఆయన తనకే సాధ్యమైన చిరునవ్వు ఒకటి విసిరి ఊరుకుంటారు. ఇది జనం ప్రేమకు నిదర్శనం. అది నా సొంతం కావడం నా అదృష్టం అని సింపుల్ గా అంటారు కానీ అది అంత సింపుల్ కానే కాదు.



ఎందుకంటే ప్రజలు వరుస విజయాలు అందించారంటే ఆయన ప్రజలకు అంతకు మించింది ఏదో చేసే ఉండాలి కదా? అంటున్నారు విశ్లేషకులు. అదేంటో తెలుసుకుంటే ఆయన విజయ రహస్యం అందరికీ బోధ పడుతుంది. భావి తరాలకు అదొక ఎన్నికల పాఠం అవుతుందంటున్నారు రాజకీయాల్లో తలలు పండిన దిగ్గజాలు.



# ఓటు బ్యాంక్ పాలిటిక్స్ కాదు...

# హార్ట్ బ్యాంక్ పాలిటిక్స్

సాధారణంగా రాజకీయ నేతలు ఓటు బ్యాంక్ పాలిటిక్స్ చేస్తారు. నేతలే కాదు ఆ మాటకొస్తే రాజకీయ పార్టీలన్నీ కూడా ఓటు బ్యాంక్ పాలిటిక్సే చేస్తాయి. కానీ వివేక్ మాత్రం ఓటు బ్యాంక్ పాలిటిక్స్ కు మొదట్నుంచీ దూరం. ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలను మభ్యపెట్టడం..ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడం..గెలిచిన తర్వాత హామీలను కట్టకట్టి అటకెక్కించడం వివేక్ కు చేతకాదు. అటువంటి రాజకీయాలు చేసేకంటే రాజకీయ సన్యాసం చేయడం బెటరంటారాయన. ఆయన దృష్టిలో మనల్ని నమ్మిన ప్రజలను ఏ విధంగానూ మోసం చేయకూడదంటారు. అందుకే ప్రజల మనసులు గెలుచుకోవడంపైనే ఆయన దృష్టి సారిస్తారు. ఉన్నది ఉన్నట్లు సూటిగా చెబుతారు.



ఒక్కసారి ప్రజలకు మాట ఇస్తే మిన్ను విరిగి మీద పడ్డా దానికి కట్టుబడి ఉంటారు. అందుకే కుత్బుల్లాపూర్ ప్రజలకు వివేక్ ఆత్మబంధువు అయ్యారు. ఆయనతో నియోజక వర్గ ప్రజలకు హార్ట్ టూ హార్ట్ రిలేషన్ ఏర్పడిపోయింది.



ప్రజల మనసుల్లో ఏం కోరికలు ఉన్నాయో.. వారి మనసుల్లో ఏం ఆలోచనలు ఉన్నాయో తెలుసుకునేందుకు అనుక్షణం ప్రయత్నిస్తారు. ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. అందుకే ఆయన





చేసేవి హార్ట్ బ్యాంక్ పాలిటిక్స్. అందుకే నియోజక వర్గ ప్రజల హృదయాల్లో ఆయన లాంగ్ టెర్మ్ డిపాజిట్ లా స్థిరపడిపోయారు. ఈ కారణంగానే ఆయన ఒక ఎన్నిక కంటే మరో ఎన్నికలో తన మెజారిటీని పెంచుకోగలిగారు. 2014లో మొదటి సారి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలిచినపుడు కే.పి.వివేక్ 39021 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.




అయిదేళ్ల పాటు ప్రజల్లోనే ఉన్నారు. వారికి తల్లో నాలికలా ఉంటూ సమస్యలు పరిష్కరించారు. ఎప్పుడు పిలిస్తే అప్పుడు నేనున్నానని పలికారు. అందుకే ఆ తర్వాత 2018లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు మరోసారి విజయం కట్టబెట్టారు. ఈ సారి ఆయన ఆధిక్యం 41500కి పెరిగింది. 2023 ఎన్నికల వరకు మరో అయిదేళ్ల పాటు ప్రజల్లోనే ఉంటూ అభివృద్ధి-సంక్షేమాల జోడు గుర్రాల బండిని సజావుగా నడిపారు. ప్రజలకు తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా.. గెలిచిన తర్వాత ప్రజల ఆకాంక్షల మేరకు వారి అవసరాలకు అనుగుణంగా ఇంకెన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఇందుకోసం రాత్రి పగలు అని లేకుండా 24 గంటలూ నియోజక వర్గ





ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడం కోసం క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేశారు. ఎవరు వచ్చి ఏ గోడు చెప్పుకున్నా ఓపిగ్గా విన్నారు. ఆ వెంటనే అధికారులను పిలిపించి ఆ సమస్యలు పరిష్కరించారు.

ఇది నియోజక వర్గ ప్రజల మనసుల్లో అంతులేని సంతోషాన్ని పాదుకొల్పింది. అందుకే 2023 ఎన్నికల్లో వివేక్ కు భారీ మెజారిటీ కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యేగా వివేక్ నిలిచారు. మొదటి రెండు ఎన్నికల్లో కలిసి 80వేల మెజారిటీ వస్తే మూడో ఎన్నికలో ఏకంగా 85576 ఓట్ల మెజారిటీతో గెలిచి కాలర్ ఎగరేశారు. తన నియోజక వర్గ ప్రజలే తనకు ఆత్మబంధువులని పదే పదే చెప్పే వివేక్ ఆ బంధువుల ఆశీస్సులతోనే తాను వరుస విజయాలు సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యానని వినయంగా అంటారు.







# విజయం ఇంటి పేరు....

# వినయం మనసు తీరు!

**ఎంత ఎదిగినా నేలపైనే కాళ్లు..ఎన్ని విజయాలు సాధించినా జనంతో మమేకం**





ఎన్నికలు వస్తే చాలు చాలా మంది నాయకులకు ప్రజలు అమాంతం గుర్తుకు వస్తారు. ఎన్నికలయ్యే వరకు జనం నామస్మరణం చేస్తారు.ప్రజలే తమ అసలు అజెండా అని కబుర్లు చెబుతారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు ప్రజల మొహం కూడా చూడరు. వాళ్లకిచ్చిన మాటలను చెత్త బుట్టలో పారేస్తారు. కే.పి.వివేక్ తీరు వేరే. ఎన్నికల్లో గెలవడం కోసం డ్రామాలు చేయడం అంటే వివేక్ కు అసహ్యం. ప్రజాజీవితంలో ఉంటూ ప్రజల సమస్యల కోసం పాటు పడాలన్నది వివేక్ కు బాల్యం నుంచే కలిగిన ఆకాంక్ష. అది ఎక్కడి నుంచో రాలేదు. ఆయన తండ్రి ప్రజాజీవితంలో ఉంటూ అశేష ప్రజల అభిమానం సంపాదించుకున్నారు. ఆయన అనుక్షణం ప్రజల కోసమే పరితపించారు. ప్రజలు కూడా వివేక్ తండ్రి పాండును అలానే ఆదరిం చారు. తమ గుండెల్లో పెట్టుకుని ఆరాధించారు.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



ప్రజలతో మమేకం అవుతూ వారికోసం పోరాటాలు చేస్తూ వారి అభ్యున్నతికి పాటు పడితే జీవితానికి ఒక సార్థకత ఉంటుందని తండ్రి తరచుగా చెప్పిన మాటలు బాల్యంలోనే వివేక్ మనసులో హత్తుకుపోయాయి. ఎదుగుతోన్న కొద్దీ అవి పెరిగి పెద్దవయ్యాయి.ప్రజాజీవితంలో తన తండ్రిని మించి ప్రజలకు మేలు చేయడం ద్వారా తన తండ్రి రుణం తీర్చుకోవాలనుకున్నారు వివేక్. ఆ ఆలోచనతోనే రాజకీయాల్లో అడుగు పెట్టారు. ముందుగా జన్మభూమి తెలంగాణా రాష్ట్రం కోసం ఉద్యమంలో నడుం బిగించారు. తెలంగాణా సాధించుకున్నాక.. ఆ తెలంగాణాను బంగారు తెలంగాణాగా తీర్చి దిద్దుకోవాలన్న కేసీయార్ నిర్ణయానికి అనుగుణంగా వివేక్ కూడా అడుగులు వేశారు.











గులాబీ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజక వర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. అది నియోజక వర్గ తలరాతనే మార్చేసింది. వరుస విజయాలు సాధించినా తలకు పొగరు ఎక్కలేదు. గుండెల్లో గర్వం పెరగలేదు. తన విజయాలన్నీ కూడా ప్రజలు పెట్టిన భిక్షే అనుకున్నారు. అవి ప్రజాజీవితంలో తాను రాసిన పరీక్షకు ప్రజలు వేసిన మార్కులని భావించారు. అందుకే ఆ ప్రజలకోసమే జీవితాంతం పాటు పడాలని నిశ్చయించుకున్నారు. తాను గెలిచిన పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా అంతిమంగా ప్రజల తరపున వకాల్తా పుచ్చుకుని వారి పక్షాన ఉండాలన్నది వివేక్ ఫిలాసఫీ.



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# వివేక్ వస్తున్నాడంటే కుత్బుల్లాపూర్‌కు

# ఏదో ప్రాజెక్టు పట్టుకుపోడానికే



## కేసీయార్, కేటీయార్ లు మెచ్చిన నేతల కోటరీలో వివేక్ ది ప్రత్యేక స్థానం

ముఖ్యమంత్రి కేసీయార్..అప్పటి ఐటీ మంత్రి కేటీయార్ లకు ప్రత్యేక మైన అభిమానం. ఇక ఏ పండగ వచ్చినా..సందర్భం వచ్చినా వివేక్ కేసీయార్..కేటీయార్ లను కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ఉండేవారు. అయితే వివేక్ వస్తున్నారంటే కేసీయార్..కేటీయార్ ల మనసులో ఒకటే భావన కలిగేది. ఈయన వస్తున్నారంటే కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి ఏదో ఒక ప్రాజెక్టు తీసుకుపోడానికే వస్తారు అని ఇద్దరూ అనుకునే వారు .



తెలంగాణా రాష్ట్రం అవతరించాక ఉద్యమ నాయకుడు కేసీయార్ తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన అమలు చేస్తోన్న విధానాలు నచ్చి వివేక్ గులాబీ పార్టీలో చేరారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వివేక్ అంటే గత

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



బంగారు తెలంగాణా సాధన క్రమంలో తాను రూపొందిచంన పథకాలను పకడ్బందీగా అమలవుతున్నాయో లేదో చూసే ఎమ్మెల్యేలలో వివేక్ శైలి గులాబీ బాసులకు నచ్చేది. అందుకే ఆయన నియోజక వర్గం కోసం ఏం అడిగినా లేదనకుండా వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేవారు కేసీయార్..కేటీయార్ లు. అటు తండ్రి తోనూ..ఇటు తనయునితోనూ కూడా తన నియోజక వర్గానికి కావల్సిన ఎన్నో



అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సాధించుకోవడంలో వివేక్ చాలా చిత్తశుద్ధితో వ్యవహరించేవారు. అందుకే మినీ ఇండియాగా పేరు పడ్డ తన నియోజక వర్గంలో వేల కోట్ల రూపాయల మేరకు అభివృద్ధి పథకాలను సాధించుకోగలిగారు వివేక్.





కేసీయార్, కేటీయార్ ల సహకారంతోనే కుత్బుల్లాపూర్ ను ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దగలిగానని వివేక్ ఎప్పుడూ అంటూ ఉంటారు. అద్భుతమైన ఫ్లైఓవర్లు... ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేలా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు.. ఇంటర్నల్ రోడ్స్..ఉన్న రహదారుల విస్తరణ... నియోజక వర్గం అంతటా ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ ఇలా ఒకటా రెండా లెక్కకు మించిన ప్రాజెక్టులను ఆగమేఘాల మీద చేపట్టి నియోజక వర్గాన్ని గ్రేటర్ పరిధిలోనే అత్యంత నివాస యోగ్యమైన ప్రాంతంగా అభివృద్ధి చేశారు.

వివేక్ ముందు



కుత్బుల్లా పూర్ నియోజక వర్గానికి...ఆయన గెలిచిన తర్వాత కుత్బుల్లాపూర్ కీ పోలికే లేదంటారు స్థానిక ప్రజాసంఘాల నేతలు.

# సమతుల్యతలో సవ్యసాచి...
# సంక్షేమంలో మానవతావాది





కే.పీ.వివేక్ రూటే సెపరేట్. చాలా మంది రాజకీయ నాయకుల్లా ఉండరాయన. ప్రజలతో మమేకం అవ్వడంతో ఆగలేదాయన.కాంక్రీట్ జంగిల్ లా విష కాలుష్యాలు కమ్మేసిన నగర జీవనానికి ఊపిరి పోయాలన్నది ఆయన పట్టుదల. పర్యావరణాన్ని మనం కాపాడితే ఆ పర్యావరణమే మనకి శ్రీరామ రక్షగా నిలుస్తుందంటారు. అందుకే నియోజక వర్గంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టారు. యాంత్రికమైపోయిన జీవితంలో మనుషులు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన గాలి ఉండాలంటారు.


tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



సాయం వేళల్లో పిల్లా పాపలతో పాటు పెద్దలు కూడా సేద తీరడానికి ఆకుపచ్చదనం నిండిన ఉద్యాన వనాలను మించిన రిలీఫ్ సెంటర్లు మరోటి ఉండవన్నది ఆయన నమ్మకం. అందుకే అన్యాక్రాంతమైపోయిన ప్రభుత్వ పార్కులను ముందుగా కాపాడే పని పెట్టుకున్నారు. ఎన్నో పార్కులను పునరుద్ధరించారు. వాటిలో చెట్ల పెంపకానికి



ప్రాధాన్యత ఇచ్చారు. పార్కుల్లో పిల్లలు ఆడుకోడానికి క్రీడా



సామగ్రి.. పెద్దలు ఉదయం ..సాయం వేళల్లో వాకింగ్..జాగింగ్ చేసేందుకు ట్రాక్ ల ఏర్పాట్లు చేశారు. ఇక సీనియర్ సిటిజన్లు కాలక్షేపం చేసేందుకు వీలుగా పార్కుల్లో వారికోసం హాల్స్ నిర్మించి అందులో మౌలిక సదుపాయాలు కల్పించారు.

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in










అంతకు ముందు ఇళ్లల్లో బోరు కొడితే వీధుల్లో కాలుష్య కోరల్లో తిరిగిన సీనియర్ సిటిజన్లు వివేక్ హయాంలో వచ్చిన సదుపాయాలతో హాయిగా ఉంటున్నారు. ఆయన వరుస విజయాల్లో సీనియర్ సిటిజన్ల ఆశీస్సులు కూడా ఒక కారణమే అంటారు రాజకీయ పండితులు.ఆకుపచ్చదనం పెరిగేలా చేస్తే వాతావరణంలో ప్రాణవాయువు శాతం పెరుగుతుంది. అది ప్రజల ఆయుష్షును పెంచుతుంది.

# పర్యావరణానికి దత్తపుత్రుడు..

# పచ్చదనానికి దగ్గరి బంధువు

అంతిమంగా అది రాష్ట్ర ప్రగతికి దోహద పడుతుంది. ఇదంతా ఒక ఛెయిన్ ప్రోగ్రామ్ అంటారు వివేక్. కండ్ల కోయలో







పచ్చదనంతో కళ కళ లాడేలా చేయాలని ఆయన నిత్యం తపిస్తూ ఉంటారు. అధికార యంత్రాంగాన్ని వెంటబెట్టుకుని పార్కులను మెరుగు పరుస్తూ ఉంటారు.




ఆక్సిజన్ పార్క్ తరహాలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పార్కులన్నింటినీ

# రేపటి పౌరులకు
# చదువుల రెక్కలు తొడిగిన నేత

## విద్యాక్రాంతులతోనే ప్రపంచాన్ని గెలవచ్చని సూచన



ఏ సమాజం మెరవాలన్నా అందులోని యువత మెరవాలంటారు వివేక్. యువతకు మంచి చదువులతోనే ప్రపంచాన్ని జయించే శక్తి వస్తుందంటారు. బాల్యం నుంచే పిల్లలు మంచి చదువులతో పాటు మంచి సంస్కారాన్ని.. సంస్కృతిని ..క్రమశిక్షణని అలవర్చుకోవాలంటారు వివేక్. అందుకే ఆయన తన నియోజక వర్గంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యా సమస్యలను పరిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీతో పాటు వొకేషనల్ కాలేజీని సాధించడానికి అహోరాత్రులూ శ్రమించారు.





కేసీయార్ ను ఒప్పించి కేటీయార్ ను మెప్పించి తనకు కావల్సినవి సాధించుకున్నారు. అందులో వొకేషనల్ కాలేజీని తన దివంగత తండ్రి పాండు జ్ఞాపకార్థం ఏర్పాటు చేయాలన్న తలంపుతో  కోటిన్నర రూపాయలకు పైగా సొంత నిధులతో కాలేజీ భవనాన్ని నిర్మించి ఇచ్చారు వివేక్. ఇటువంటి గుప్తదానాలు చాలా చేశారని ఆయన గురించి తెలిసిన వారంటారు. ఆయన మాత్రం ప్రత్యేకించి ప్రచారం చేసుకోరు.



STV SANDESH
www.Sandeshtv.in









ఒక చేత్తో దానం చేస్తే రెండో చేతికి కూడా తెలీకూడదంటారు వివేక్. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలకు మూడు నాలుగు నెలల ముందు నుంచి ప్రత్యేక శిక్షణ ఇప్పించడం కోసం వివేక్ చాలా ఏర్పాట్లు చేశారు. స్కూల్ టైమ్ ముగిసిన తర్వాత కూడా పిల్లలకు వివిధ సబ్జెక్టుల్లో బోధన ఇప్పించారు. ఆ సమయంలో పిల్లలకు రక రకాల స్నాక్స్, ఇతరత్రా అవసరమైన సదుపాయాలను తన సొంత ఖర్చులతో అందిస్తున్నారు.





అలాగే పేద విద్యార్థులు ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ వంటి కోర్సుల్లో చేరితే వారి ఫీజులను వివేకే చెల్లిస్తున్నారు. ఈవిధంగా సమాజానికి ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లతో పాటు ఐఏఎస్, ఐపీఎస్ కోర్సులకు ప్రిపేర్ అయ్యేవారికి అవసరమైన పుస్తకాలను కూడా అందిస్తున్నారు. అంతే కాదు వారికోసం స్టడీ సెంటర్లను నియోజక వర్గంలోనే ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నా రు. ఇక నియోజక వర్గం వ్యాప్తంగా ఆరు సార్లు



జాబ్ మేళాలు ఏర్పాటు చేసి బహుళ జాతి సంస్థలు, ఐటీ కంపెనీల్లో వేలాది మందికి ఉద్యోగాలు కల్పించారు. ఈ కార్యక్రమాలన్నీ నిరంతరం కొనసాగిస్తూనే ఉంటానంటున్నారాయన.



# మినీ ఇండియాకు అతనే మనసున్న మారాజు

## కులం లేదు మతం లేదు ప్రాంతం లేదు పార్టీలు లేవు

రాజకీయ నాయకులను అభిమానించే వర్గాలు ఉంటాయి. కొందరు నేతలను కొన్ని వర్గాలు బాగా ఆదరిస్తాయి. కొద్ది మంది నేతలను మాత్రం అన్ని వర్గాల ప్రజలూ ఇష్టపడతారు. ప్రజాసేవకు నిక్కచ్చిగా అంకితమైన నేతలను అందరూ ఆదరిస్తారు. అటువంటి నేతలే అందరివాడుగా నిలుస్తారు. వివేక్ ఆ కేటగిరీకే చెందుతారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అంటే అదొక



మినీ ఇండియా. దేశంలో ఉండే అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఈ నియోజక వర్గంలో నివసిస్తున్నారు. ఏదో ఒక ఉద్యోగమో వ్యాపారమో చేసుకుంటూ బతుకులు వెళ్లదీస్తున్నారు.





గుజరాతీలు, బిహారీలు, ఉత్తర ప్రదేశ్ ,రాజస్థాన్, మరాఠా ల నుంచే కాదు నాలుగు దక్షిణ భారత రాష్ట్రాల ప్రజలూ ఇక్కడ జీవితాలు వెళ్లదీస్తున్నారు. రక రకాల కులాలు. భిన్న మతాలు. ఎన్నో తెగలు, వర్గాల ప్రజలు. కానీ అందరినీ అక్కున  చేర్చుకుని సమానంగా ఆదరిస్తారు ఎమ్మెల్యే వివేక్. ప్రభుత్వం అందించే ఏ పథకం అయినా సరే దాన్ని అందుకోడానికి అర్హతలు ఉంటే చాలు వారికి ఆ పథకాలు అందించే వరకు నిద్రపోరాయన. భిన్నమతాలు, విభిన్న కులాల వారంతో కలిసి మెలిసి వసుధైక కుటుంబంలా జీవించాలని వివేక్ అంటూ ఉంటారు.






S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in





మనమంతా భారతీయులం మనదంతా మంచి సంప్రదాయం అంటారాయన. అందుకే ఏ కులానికి కావల్సిన సదుపాయాలను వారికి కల్పిస్తూ వచ్చారు. నియోజక వర్గంలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారికి కమ్యూనిటీ హాళ్లు నిర్మించుకునేందుకు కులాల పేరిట సంక్షేమ సంఘాల భవనాల కోసం భూములు కేటాయించారు. అలానే అన్ని మతాలకు చెందిన ప్రార్థనా మందిరాల నిర్మాణాల కోసం భూములు ఇచ్చారు. ఏ మతానికి చెందిన పండగ వచ్చినా ఆయన పాల్గొంటారు. వారి పండగల నిర్వహణకోసం తన సొంత నిధులు అందిస్తారు. ఇది ఏటా జరుగుతున్నదే. రంజాన్ వేళ ఇఫ్తార్ విందులు ఇస్తారు. క్రిస్ మస్ పండగ రోజున క్రైస్తవుల అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు కల్పిస్తారు.













మహావీర్ జయంతి రోజున జైనుల ప్రార్థనా మందిరానికి వచ్చి వారి వేడుకల్లో పాల్గొంటారు. ఇలా అన్ని కులాలు మతాలతో ఆయన ఆప్యాయంగా వ్యవహరిస్తారు. తెలంగాణా ఉద్యమం ఉధృతంగా సాగుతోన్న సమయంలో కుత్బుల్లా పూర్ లో నివసిస్తోన్న సీమాంధ్రుల్లో ఆందోళనలు వచ్చినపుడు వివేక్ వారికి అభయం ఇచ్చారు.

అంతే కాదు మా తెలంగాణ గడ్డపై నివసించే వారు ఎవ్వరైనా సరే వారు మా బిడ్డలే. మా పాలనలో జీవించే వారికి ఈ భూమిపై ఉండే అన్ని హక్కులూ దక్కుతాయి అని ఉదారంగా వ్యాఖ్యానించి అనవసర భయాందోళనలకు ఆస్కారం లేకుండా అడ్డుకట్ట వేశారు.



పేదల పాలిట పెన్నిధి... ముఖ్యమంత్రి సహాయ నిధి

కుత్బుల్లాపూర్‌లో ప్రగతి రథ చక్రాలు

# పరుగులు పెడుతున్నాయి

అనిల్ కుమార్ బండ... సందేశ్ మీడియా... 93933 44405



చిన్ని బొజ్జల ఆకలి కేకలకు

# పెద్ద మనసుతో సమాధానం





గులాబీ మేనిఫెస్టో వచ్చింది..

సబ్బండ వర్గాలకు

# పండగ తెచ్చింది

వివేక్ నే మరోసారి గెలిపించుకుంటాం

అనిల్ కుమార్ బండ... సందేశ్ మీడియా... 93933 44405

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది









# జజ్జనకరి జనారే.. జనమంతా
# గులాబీ పార్టీ వైపే

STV SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

STV SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

www.Sandeshtv.in





బీఆర్ఎస్ విజయాన్ని

ఏ శక్తీ ఆపలేదు









S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# దేశంలోనే కుత్బుల్లాపూర్‌ను
# నంబర్ వన్‌గా చేయడమే లక్ష్యం

**నన్ను నమ్మి గెలిపించిన ప్రజలందరికీ అందుబాటులో ఉండడమే సిద్ధాంతం**

**సందేశ్ మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కే.పి.వివేక్**



అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అంటారు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు కే.పి.వివేకానంద గౌడ్. ఎంత అభివృద్ధి చేసిన పెరుగుతోన్న ప్రజల అవసరాలకు..విస్తరిస్తోన్న బస్తీల డిమాండ్లకు అనుగుణంగా కొత్త ప్రాజెక్టులు చేపడుతూనే ఉండాలని ఆయన వివరించారు. అందుకే అభివృద్ధి అనేది ఎప్పుడూ కొనసాగే ఓ అద్భుత విధానమని వివేక్ అన్నారు. కేపీ వివేక్ పుట్టిన రోజు సందర్భంగా సందేశ్ మీడియా ఎడిటర్ అనిల్ కుమార్ కుంట వివేక్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా వివేక్ ఎన్నో ఆసక్తికరమైన అంశాలను పంచుకున్నారు. యుక్త వయసులో ఇంజనీరింగ్ లో సీటు వచ్చినపుడు జీవితంలో ఎక్కువ ఆనందం పొందారు వివేక్. తనకు లక్ష్మీదేవిలాంటి అమ్మాయి పుట్టినపుడు అనిర్వచనీయమైన ఆనందాన్ని పొందారు.



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



అదే విధంగా 2014లో మొదటి సారి ఎమ్మెల్యే అయినపుడు..2023లో అందరూ ఓడిపోతారని భావించిన సందర్భంలో భారీ మెజారిటీతో గెలవడం తన జీవితంలో మర్చిపోలేని మధురానుభూతి అన్నారు వివేక్. అదే సమయంలో తన ఇంజనీరింగ్ పూర్తయ్యాక విదేశాలకు వెళ్లాలనుకున్నప్పుడు వీసా రిజెక్ట్ కావడం బాధకు గురి చేసిందన్నారు. తన తల్లి , తండ్రి చనిపోవడం కూడా తీర్చలేని బాధగా మిగిలిందన్నారు.





ఇక గత ఎన్నికల్లో తాను భారీ మెజారిటీతో గెలిచినా బి.ఆర్.ఎస్. అధికారంలోకి రాకపోవడం మనస్తాపం కలిగించిందన్నారు. ముఖ్యంగా కేసీయార్ మూడో సారి ముఖ్యమంత్రి అయితే తెలంగాణా భవిష్యత్ ఇంకా చాలా బాగుండేదన్నది వివేక్ భావన. అయితే బాధ ఉన్నా దాన్నుంచి పాఠాలు నేర్చుకుని ఆశావహ దృక్పథంతో ముందుకు వెళ్లడమే తన సిద్ధాంతమన్నారు వివేక్. తాను ఎమ్మెల్యే కాకముందు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో రక రకాల సమస్యలు ఉండేవన్నారు. తాగు నీటి సమస్య తీవ్రంగా ఉండేదన్నారు. విద్యుత్ సరఫరా కూడా అంతంతమాత్రమే . కాలుష్యకారక పరిశ్రమలతో నియోజక వర్గంలో ఉండాలంటేనే ప్రజలు భయపడేవారని.. అయితే కాల క్రమంలో నియోజక వర్గంలోని ప్రమాదకర పరిశ్రమలన్నింటినీ తరలించేశామన్నారు. కొత్త కొత్త పరిశ్రమలు ని యోజక వర్గానికి తరలి వచ్చాయన్నారు.

అదే సమయంలో లెక్కకు మించి స్వయం ఉపాధి పరిశ్రమలు వెల్లువెత్తాయన్నారు. పారిశ్రామికంగా నియోజక వర్గం అభివృద్ధి చెందడమే కాకుండా ఐటీ పరిశ్రమలు కూడా పెరగడంతో నియోజక వర్గంలో యువతకు పుష్కలంగా ఉద్యోగావకాశాలు వచ్చాయన్నారు. నేటి యువత మంచి చదువులతో మెరుస్తున్నారన్నారు. నియోజక వర్గం నుంచే వివిధ దేశాలకు చెందిన కంపెనీల్లో వర్క్ ఫ్రం హోం పద్ధతి కింద ఉద్యోగాలు చేసుకుంటూ మంచి జీవితాలు గడుపుతున్నారని వివేక్ వివరించారు. కేసీయార్, కేటీయార్ ల సహకారంతో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయగలగడం తనకు అత్యంత సంతోషకరమైన విషయమన్నారు వివేక్. అయితే సాధించిన అభివృద్ధి అయిపోలేదన్నారు. అది నిరంతర ప్రక్రియ అని అభివర్ణించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక గాజులరామారంలోని దళిత గ్రామం అయిన లాల్ సలాం గూడకు రోడ్డు వేయించడం తన రాజకీయ జీవితంలోనే



అత్యంత సంతృప్తినిచ్చిన పని అన్నారు. అది ఎమ్మెల్యేగా తన తొలి ప్రాజెక్టు అని గుర్తు చేసుకున్నారు. ఇక అక్కడి నుండి వేల కోట్ల రూపాయల విలువ జేసే ప్రాజెక్టులు, రహదారులు, ఫ్లై ఓవర్లు, ఇంటర్నర్ రోడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించి ట్రాఫిక్ సమస్య అన్నది లేకుండా చేయగలిగానన్నారు.





Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



కేసీయార్ మూడో సారి ముఖ్యమంత్రి అయ్యి ఉంటే దుండిగల్ కు ఐటీ పార్క్ వచ్చేదన్నారు. అక్కడ ఐటీ పార్క్ కు అన్ని ఏర్పాట్లూ తమ ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయన్నారు. ఆ తరుణంలో ఎన్నికలు రావడం కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేసీయార్ కి ఉన్న విజన్ ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. దుండిగల్ ఐటీ పార్క్ ను రేవంత్ ప్రభుత్వం సాకారం చేస్తుందా లేదా అన్నది అనుమానమే అన్నారు వివేక్. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని దేశంలో నంబర్ వన్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు వివేక్. తనను నమ్మి గెలిపించిన





ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# పుట్టిన రోజు శుభాకాంక్షలు
# ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్




SV GOLDEN NEST
DEVELOPERS

చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది





మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం